6వ పాఠం

ఆగస్టు 1-7

# ఆత్మీయ వరములు

సబ్బాతు మధ్యాహ్నము

ఆగస్టు 1

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1కొరింథి 12; ఎఫెసి 4:11-13; 1కొరింథి 13; 1పేతురు 4:8-11; 1కొరింథి 14:27; ఆమోసు 3:7.**

**కంఠతవచనం: "ప్రేమ కలిగి యుండుటకు ప్రయాసపడుడి. ఆత్మ సంబంధమైన వరములను ఆసక్తితో అపేక్షించుడి. విశేషముగా మీరు ప్రవచన వరము అపేక్షించుడి" (1కొరింథి 14:1).**

మానవ దేహము వలె క్రైస్తవ సంఘము ఒకటే గాని దానిలో అనేక మంది సభ్యులుంటారు. ప్రతి సభ్యునికి వేర్వేరు పాత్రలు బాధ్యతలు మరియు వరములు ఉంటాయి. ప్రేమను ఆచరణములో చూపిస్తూ ఈ ఆత్మీయ వరములు ఐక్యమత్య భావమును ప్రోత్సహిస్తూ త్రియేక దేవుని గుణములను బయలుపర్చును.

ఈ వారము మనము 1కొరింథి 12–14 వరకు పరిశీలించి ఆత్మీయ వరాలను గూర్చి ఇవేమి బోధించుచున్నవో తెలుసుకుంటాము. ఈ విభాగము దీనికన్నా కొంచెము పెద్దదైన భాగములో ఒక భాగముగా ఉంటుంది. ఈ విభాగము మతపరమైన వాతావరణములో క్రైస్తవ ప్రవర్తనను గూర్చి పౌలు వివరించాడు (1కొరింథి 11–14) క్రమ శిక్షణ లేని రీతిలో సమావేశములు జరుపుచుండగా పౌలు యొక్క ప్రాథమిక లక్ష్యమేమిటంటే అసలు అక్కడున్న సమస్య ఏమిటో పరిశోధించబోవుచున్నాడు. ఈ సమస్యకు ఆయన జవాబు ఏమిటంటే క్రైస్తవ సంఘము ఒక దేహము వంటిది. దానిలోని వివిధ భాగములకు వేర్వేరు బాధ్యతలుంటాయనియు, అయితే ఆ వేర్వేరు భాగములన్నియు క్రీస్తు దేహమైన సంఘమునకు జ్ఞానవృద్ధి కలుగజేయుటకు పూనుకొనును (ఎఫెసి 4:12). క్లుప్తముగా చెప్పాలంటే దేవుడు సంఘమునకు ఆత్మీయ వరములను అనుగ్రహించి వాటి ద్వారా భిన్నత్వములో ఏకత్వమువలె ఐకమత్యమును ప్రోత్సహించబడును. వాస్తవానికి పౌలు దృష్టిలో అక్కడ ముఠా సమస్య ఉన్నది. ఆ సమస్య 1కొరింథిలోని మొదటి 4 అధ్యాయాలలో చర్చించడం జరుగుచున్నది. సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కొదువుగా ఉన్నది. క్రీస్తునందు ఐక్యత ద్వారా ఆ సమస్యకు జవాబు దొరుకుతుందనే భావము ఆయన అభివృద్ధి పరచి, దానికి తోడుగా ఆత్మీయ వరముల యొక్క పాత్రను గురించి ఆయన అభిప్రాయమును తెలియపర్చెను. పౌలు యొక్క ఆలోచన ప్రకారము క్రీస్తునందును మరియు ఆత్మయందు ఐక్యత ఉన్న యెడల సంఘములో విబేధాలు లేకుండా చేయుట సాధ్యమే.

– ఆగస్టు 8, సబ్బాతుదినమున ఈవారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం ఆగస్టు 2

## వైవిధ్యం గల వరములు

1కొరింథి 12:1లో పౌలు ఒక నూతన అంశమును "ఆత్మ సంబంధమైన" అనే సూత్రములతో పరిచయము చేసెను. ఆత్మవరములను గూర్చి లేక ఆత్మీయ ప్రజలను గూర్చి దేని గూర్చి ఆయన మాట్లాడుచున్నాడని విద్యావేత్తలు చర్చించుకొనిరి. దానికి కారణము లేకపోలేదు. ఇక్కడ "టన్న్యూమటికాన్" అనే గ్రీకు పదజాలము రెండు విధాలుగా అర్థము చెప్పుటకు అనుమతిస్తుంది. అయితే ఈ రెండింటిలో 1కొరింథి 12:4 ప్రకారము "ఆత్మ వరములు" అన్న భావము ఎన్నతగినదిగా ఉన్నది. పౌలు మాత్రము ఆత్మవరములను గూర్చే స్పష్టముగా మాట్లాడుచున్నాడు. 1కొరింథి 12:2,3లో యేసును ప్రభువుగా ధైర్యముగా ఒప్పుకొనుటయే ఆత్మ యొక్క మొదటి వరమైయున్నదని పౌలు సూచించాడు. నూతన నిబంధన కాలములో యేసు ప్రభువై యున్నాడు అని చెప్పిన యెడల కైసరు ప్రభువు కాదని చెప్పినట్లే అని భావించేవారు. (అపొ.కా. 17:7; యోహాను 19:12,15 చూడుడి) యేసు ప్రభువని ఒప్పుకున్నట్లయితే అది రోమా రాజ్యాధికారమును ధిక్కరించి దేశ ద్రోహమునకు ఒడికట్టినట్లు భావించి అట్టి వారికి మరణదండన విధించెడివారు.

"మరణ శిక్ష వేస్తారు. హింసకు గురిచేస్తారు అని తెలిసి కూడా యేసు మరియు పౌలు దేవునియందు విశ్వాసమును మనస్సుకు హత్తుకునేటట్లు ప్రకటించగలిగారు. అదే ఆత్మ ఫలము యొక్క పనియైయున్నది. నిజముగా విశ్వాసమనునది ప్రాధమిక వరము. ఇందులో ఆశ్చర్యపడవలసింది లేదు. 1కొరింథి 13:13లో ఉన్న జాబితాలో "విశ్వాసము" అనునది మొదటగా పేర్కొనబడెను. 1కొరింథి 12:9లో పౌలు చెప్పినట్లు విశ్వాసము ఒక ఆత్మ వరమై యున్నది. అదేవిధంగా ఇతర వరములు కూడా ఉన్నవి. వైవిధ్యం గల వరములను వ్యక్తిగతముగా ప్రతి వానికి తన చిత్తము ప్రకారము పరిశుద్ధాత్మ పంచిపెట్టును" (1కొరింథి 12:11). అందుచేత అన్ని వరములు సంఘమునకు అవసరమైయున్నవని అర్థమవుతుంది.

**1కొరింథి 12:1-6 చదువుడి. ఈ వాక్యాలు ఏ అంశం గూర్చి నొక్కి చెప్పినవి?**

"వైవిధ్యం గల " అనే మాటను నొక్కి చెప్పుట ద్వారా ఆత్మవరములు అనేకములు అనే భావమును తెలియజేస్తున్నది. 1కొరింథి 12:1 పౌలు వాటిని ఆత్మవరములని పిలిచెను.వాటి వివరములు వచనములు 4-6లో మూడు ప్రత్యేక కోణాలలో విభజింపబడెను. - "వరములు" "ఆకర్షణ" సేవ లేక పరిచర్య. డైయకోనియా మరియు కార్యక్రమములు (శక్తితో) ఈ మాటలు వేరే అర్థములను కలిగియున్నను లేక వేరే విషయాలను సూచించుచున్నను ఒక ప్రాముఖ్యమైన విషయమేమంటే ఆ మాటల అర్థములు ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉంటాయి, కాబట్టి వాటి మధ్య సన్నటి తేడాను కనిపెట్టుట కష్టమైన విషయము. అయితే ఈ వరములన్నియు త్రియేక దేవుని గుణగణములను ఆధారము చేసుకొని ఐకమత్యమును తీసుకొని వచ్చుటకు రూపొందించబడినవనే విషయాన్ని

మరువరాదు. (ఎఫెసి 4:8–11) చూడుడి. విశ్వాసులకు ఆత్మ వరాలను పంచగా విశ్వాసుల సమాజములో క్రీస్తును సేవించుటకు ఉపయోగపడే విధముగా దేవుడు వాటికి శక్తిని అనుగ్రహిస్తాడు (1కొరింథి 12:5,6). వ్యక్తిగతముగా ప్రతి విశ్వాసికి వరములు అనుగ్రహించబడును (1కొరింథి 12:11). అయితే అవన్నియు విశ్వాసుల సమాజము మేలు పొందునట్లు అవి పనిచేయాలి.

**ఐక్యతను గూర్చి పౌలు నొక్కి పలుకుటను గమనించండి. సంఘమునకు ఐక్యత అనునది ఎందుకంత ప్రాముఖ్యమైనది?**

**సోమవారం** **ఆగష్టు 3**

## భిన్నత్వం నుంచి ఐక్యత

1కొరింథి 12:4–6లో ఏకత్వము అనే పదము పరిచయము చేయబడెను. (ఆత్మ ఒక్కడే. ప్రభువు ఒక్కడే మరియు దేవుడొక్కడే) ఇదే అంశము మీద కొరింథి 12లోని మిగిలిన భాగములో చర్చించుట జరిగింది. పౌలు వాడిన పదముల వలన అది రుజువగుచున్నది. అనగా ఆత్మ ఒక్కడే (1కొరింథి 12:11) ఒక్క శరీరము (1కొరింథి 12:12) ఒక్క శరీరములోనికి (1కొరింథి 12:12,13,20) ఒక్క ఆత్మయందే (1కొరింథి 12:13) రెండుసార్లు చెప్పబడెను. అవయవములు ఒకదానికొకటి ఏకముగా పరామర్శించుకొనుట (1కొరింథి 12,25).

"ఐక్యత అనే భావమునకు తోడుగా పౌలు క్రీస్తు యొక్క దేహములో ఉన్న భిన్నత్వం ఎత్తి చూపాడు. అనేక సభ్యులున్నట్లుగా (1కొరింథి 12:12,20) అందరము బాప్తిస్మము పొందితిమి (1కొరింథి 12:13) శరీరము ఒక్కటే అవయవముగా ఉండక అనేక అవయవములుగా ఉన్నది" (1కొరింథి 12:14) శరీరమంతయు (1కొరింథి 12:17) అవయములలో ప్రతిదానిని (1కొరింథి 12:18). శరీరము యొక్క అవయవములు (1కొరింథి 12:22,23) అన్ని అవయవములు (1కొరింథి 12:26) ఈ విధముగా ఐక్యత మరియు భిన్నత్వము ఈ రెండును దేహములో కనుగొనినట్లు ఆత్మీయ వరములు భిన్నత్వము నుంచి ఐక్యత కలుగునట్లు గురి చేసుకొని పనిచేయును.

భిన్నత్వము మధ్య ఈ ఐక్యత దేవుని యొక్క స్వభావమును లేక లక్షణములను ప్రతిబింబించును. తండ్రి ఒకరుగా కుమారుడు మరొకరుగా మరియు పరిశుద్ధాత్మ ఒకరుగాను ఉన్నారు. ఈ ముగ్గురు వారి వ్యక్తిత్వములను కాపాడుకొనుచూ పని చేసేటప్పుడు సంఘమునకు శిక్షణ యిచ్చునట్లు ముగ్గురు కలిసి పనిచేయుదురు. వారి లక్ష్యము నెరవేరునట్లు సంఘమునకు అధికారమునిచ్చును (1కొరింథి 12:4–6; ఎఫెసి 4:11–13).

**1కొరింథి 12:12–31 చదువుడి. ఎందుకు అనేక భాగములు కలిగిన శరీరము క్రైస్తవ సంఘమునకు మరియు దానిలోని సభ్యులకు సాదృశ్యముగా తీసుకొనెను?**

1కొరింథి 12లో ప్రధాన తలంపు ఉంది. దాని ప్రకారము శరీరములో వ్యక్తిగతమైన దాని నుండి మరొకటి వేరుగా ఉండే అవయవములున్నవి (1కొరింథి 12:15–20). వేర్వేరు అవయవాలన్నియు ఒకదాని మీద మరొకటి ఆధారపడి యుండును. (1కొరింథి 12:21–26). పాదములు నేత్రములపై ఆధారపడి ఎటు నడవాలో నడిపించబడును. అదేవిధముగా నేత్రములు ఏ వస్తువును తాకలేవు. కాని చేతులు మాత్రమే ఆ పనిచేయగలవు. మరియొక భావము కూడా అందులో ఉన్నది. దాని ప్రకారము కొన్ని అవయవములు లేక కొందరు సభ్యులు బలహీనమైనవి. (1కొరింథి 12:22) అనునది కేవలం ఒక అభిప్రాయము మాత్రమే (1కొరింథి 12:23) ఎందువలనంటే అన్ని అవయవములు అవసరమైనవే (1కొరింథి 12:22).

అయితే కొరింథీయులలో కొన్ని వరములకు ఎక్కువ విలువనిచ్చి కొన్ని వరాలను నిర్లక్ష్యము చేసే ధోరణి ఉన్నది. వారు ఆ పొరపాటు చేయకుండా సరిచేయుటకు పౌలు వారి దృష్టిని ప్రేమవైపు త్రిప్పెను. అది చాలా మేలైన విధానము (1కొరింథి 12:31) వేరొక మాటలలో చెప్పాలంటే వరము ఏదైన ఆచరణములో తెలివిగాను ప్రేమతోను ముందుకు సాగినచో దేవునికి ఆనందకరముగా ఉంటుంది.

**కొరింథి 12:8–10, 28; రోమా 12:6–8; ఎఫెసి 4:11లో పేర్కొనిన వరముల జాబితాలను గమనించుడి. నీకున్న వరము ఏమిటి? క్రీస్తు శరీరము శిక్షణ యిచ్చుటకు నీ వరమును ఏవిధముగా ఉపయోగించెదవు?**

**మంగళవారం** **ఆగష్టు 4**

## ఒక సర్వోత్తమమైన మార్గము

“అనేక వరములలో ప్రేమ ఒకటి కాదు. అన్ని వరముల యొక్క లక్ష్యము ప్రేమ అనే సాధనము ద్వారా చేరును” –కార్ల పి కోసర్టు (1కొరింథీయులు, ఆంద్రూస్ బైబిలు కామెంటరీ, నూతన నిబంధన (బెరీన్ స్ప్రింగ్స్, ఎమ్ఐ, ఆంద్రూస్ విశ్వ విద్యాలయ ప్రెస్, 2022, పుట 1643.

**1కొరింథీ 13:1–7 మరియు 1పేతురు 4:8–11 చదువుడి. ఆత్మ వరములకు సంబంధించి ప్రేమ యొక్క పాత్ర ఏమిటి?**

ప్రేమ ద్వారానే ఆత్మ వరములు సరియైన రీతిలో ఉపయోగపడునని 1కొరింథీ 13 బోధిస్తుంది. 1కొరింథి 12లో పేర్కొనిన వరములు జ్ఞాపకము చేసుకొని అవి ప్రేమ ద్వారా నడిపింపబడని యెడల ఆ వరములన్నిటికి ఆశించినంత విలువ ఉండదని 1కొరింథి 13ను పౌలు వ్రాయడం ప్రారంభించెను. ఆవిధముగా జ్ఞానము (1కొరింథి 12:8) మరియు

విశ్వాసము (1కొరింథి 12:9) కొండలను తరలించవచ్చును (1కొరింథి 13:2) ఇవన్నియు ప్రేమ లేనిచో విలువలేనివే (1కొరింథి 13:2) ప్రేమ లేకుండా భాషలలో మాట్లాడగలిగినను (1కొరింథి 12:10,28,30) ప్రేమ లేని వాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునైయుందును" (1కొరింథి 13:1) ఆవిధముగానే ప్రాముఖ్యమైన ప్రవచించే వరము కలిగినను ప్రేమలేని యెడల అది వ్యర్ధమే (1కొరింథి 13:2).

1కొరింథి 13:4–7లో ప్రేమ ఏమైయున్నదనే అంశము మీద పౌలు తన దృష్టి పెట్టి మరియు ఏది ప్రేమ కాదో ముఖ్యముగా ప్రేమ ఏమి చేయునో ఏమి చేయలేదో అనే విషయాలను గూర్చి చెప్పెను. ప్రేమను వర్ణించుటకు ఉపయోగించిన క్రియా పదములను బట్టి ప్రేమ అనునది మనము ఏమి భావించుచున్నామో అది కాదు గాని, ఏవి ఆచరణలో పెట్టి అనుసరిస్తామో అది నిజమైన ప్రేమ అని బోధించెను. ఆవిధముగా ప్రేమ అనగా ఈ క్రింది విషయాలను పేర్కొనును.

1. ప్రేమ ఓర్పును చూపించును. 2. ప్రేమ దయను చూపించును. 3. ప్రేమ సత్యమునందు ఆనందించును. 4. ప్రేమ అన్నిటిని తాళును. 5. ప్రేమ అన్నిటిని నమ్మును. 6. ప్రేమ అన్నిటిని నిరీక్షించును. 7. ప్రేమ అన్నిటిని సహించును.

**వ్యతిరేక అర్ధముతో చూచినపుడు**

1. ప్రేమ అసూయ పడదు. 2. ప్రేమ డంభముగా మాట్లాడదు. 3. ప్రేమ కోపముతో రెచ్చిపోదు 4. ప్రేమ దురుసుగా ప్రవర్తించదు. 5. ప్రేమ స్వప్రయోజనమును ఆశించదు. 6. ప్రేమ త్వరగా కోపపడదు. 7. ప్రేమ తప్పులను జ్ఞాపకముంచుకొనదు. 8. దుష్ట క్రియలు చేయుటయందు ఆనందించదు.

ఇక్కడ పేర్కొనబడిన 15 క్రియా పదములు, వరములను ఆచరణలో పెట్టునపుడు ఉండవలసిన ప్రవర్తనను గూర్చి మార్గనిర్దేశము చేస్తున్నాయి. యదార్ధమైన ప్రేమ యొక్క స్వభావమును గూర్చి 1కొరింథీ 12,14 మధ్య చర్చించుట జరిగింది. అక్కడ పౌలు ఆత్మవరముల విషయములో తలెత్తిన సంఘర్షణను పరిష్కరించాడు. జ్ఞానయుక్తముగా ఆత్మ వరములనుపయోగించుటకు ప్రేమే చిక్కు తీసే సాధనము. విశ్వాసమునకు మరియు నిరీక్షణ ప్రక్కనే ప్రేమ చేర్చబడింది. అయితే వీటిలో శ్రేష్టమైనది ప్రేమయే (1కొరింథి 13:13).

**విశ్వాసమునకు ప్రేమ ఎందుకు కేంద్రస్థానములో ఉంది. దేవుని ప్రేమను ప్రార్థనతో ఇతరులకు ప్రతిబింబింపచేయుటకన్నా మించిన అనుభవము వేరే ఉంటుందా?**

బుధవారం ఆగష్టు 5

## భాషలు మాటలాడు వరము

భాషలు మాట్లాడే వరము సంగతి ఏమిటి? బైబిలులో వేరే చోట భాషలు మాట్లాడే వరమును గూర్చి పేర్కొనడం జరిగింది. (మార్కు 16:17; అపో.కా. 2:1-13; అపో.కా. 10:44-48; అపో.కా. 19:6) అయితే 1కొరింథీ ప్రకారము భాషలలో మాట్లాడే వరము ఆత్మ అనుగ్రహించిన వరమైనందున వారు విదేశీ భాషలలో మాట్లాడే సామర్థ్యం కలిగియుండవచ్చును.

1కొరింథీ 12:8-10లో పౌలు భాషలు మాట్లాడే వరమును ఆయన పేర్కొనిన వరముల జాబితాలో చేర్చడమును చూడవచ్చును. (1కొరింథీ 12:28,30; 1కొరింథీ 13:1,8 కూడా చూడుడి). అయితే పౌలు అనేక మారులు భాషలు మాట్లాడే వరమును గూర్చి చెప్పడం 1కొరింథీ 14లో కనిపిస్తుంది. నిజానికి గ్రీకు పదమైన "గ్లోసా" అనగా భాషలు మాట్లాడుట అనే పదము 1కొరింథీ 12-14లో 20 సార్లు పేర్కొనబడెను. ఆ 20 సార్లలో 15 సార్లు 1కొరింథీ 14లోనే ఉన్నవి. (ఇవి కాకుండా గ్రీకు పదమైన హెటరోగ్లోసోసు వేరొక భాషలలో) కూడా పేర్కొనబడెను. హెటరో గ్లోసోసు అనే ఈ గ్రీకు పదము అన్యభాషగా 1కొరింథీ 14:21 లో కనిపిస్తున్నది. భాషలు మాట్లాడే వరమును గురించి ఎక్కువసార్లు పేర్కొనడము వలన ఈ అంశమును గూర్చి పౌలుకు ప్రత్యేక శ్రద్ధ ఉండి ఉంటుందని మనము అనుకొనవచ్చును. భాషలలో మాట్లాడుటనే వరమును తప్పుగా కొరింథు సంఘము ఉపయోగించుటచేత బహిరంగ ఆరాధనలలో అది కొంత క్రమ భంగమును, కలవరమును కలుగజేసెను (1కొరింథీ 14:23,27, 33, 40)

**1కొరింథీ 14:5,13,26,27 మరియు 1 కొరింథీ 12:10,30 చదువుడి. భాషలలో మాట్లాడే వరమును గూర్చి పౌలు ఇచ్చిన ఉపదేశము ఏమిటి?**

భాషలలో మాట్లాడుట అనే వరముతో పాటు ఆ మాట్లాడిన వేర్వేరు భాషలను అందరికి అర్థమయ్యే భాషలోనికి భాషాను వాదమును చేయవలసిన అవసరమున్నది. (1కొరింథీ 14:9) అందువలననే భాషాను వాదమునకును, మాట్లాడిన భాషలను అర్థము చేసుకొనుటను గూర్చి పౌలు చాలా నొక్కి చెప్పెను. (1కొరింథీ 14:6) అయితే ఇక్కడ చూచినచో పౌలు భాషలు మాట్లాడే వరమును గూర్చి విమర్శించుట లేదు గాని, రేపటి పాఠములో చూడబోవునట్లు కొరింథీయులు భాషను వాదమునకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చుట వలన ప్రవచనా వరము నిర్లక్ష్యము చేయబడెను.

ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి. కొరింథీయులందరు, విదేశీ భాషలను మాట్లాడగలిగితే బాగుండునని పౌలు కోరుకున్నప్పటికి (1కొరింథీ 14:5) అది జరిగితీరాలని మాత్రము ఆయన ఎదురు చూడలేదు (1కొరింథీ 12:10) అందరూ పరిశుద్ధాత్మలో బాప్తిస్మము

పొందవలెనంటే వారందరు భాషలలో మాట్లాడి తీరాలనే బోధ 1కొరింథి 12,14లోని పౌలు యొక్క బోధను వక్రీకరించి చేసే బోధయైయున్నది" –రేల్ డెడ్రన్, సెవెంత్ డే ఎడ్వంటిస్టు వేదాంతము యొక్క చేతి పుస్తకము, వ్యాఖ్యానము, సంపుటి 12, (హేగర్‌టౌన్ ఎమ్.డి. రివ్యూ అండ్ హెరాల్డు ప్రచురణ సంస్థ, 2001) పుట 620.

**మీ ప్రాంతీయ ఎడ్వంటిస్టు సంఘములో భాషలు మాట్లాడే వారెవరైనా ఉన్నారా? క్రీస్తు కొరకు ఈ సామర్థ్యము ద్వారా ఇతరులను చేరుటకు వారేమి చేయగలరు? నిజానికి యదార్థముగా భాషలు మాట్లాడుట గూర్చి అర్థము చేసుకొనుట ఎందువలన అవసరము?**

## గురువారం ఆగష్టు 6

## ప్రవచన సార వరము

ఆత్మ వరములను గూర్చి జరిగిన చర్చలలో పౌలు ప్రవచన సారమునకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లుగా కనిపిస్తున్నది. ఆశ్చర్యకరముగా ప్రవచన సార వరమును గురించి భాషలు మాట్లాడే వరము కంటే ముందుగానే మాట్లాడుట సంభవించినది (1కొరింథి 12:10,28; 1కొరింథి 13:8). అయితే భాషలు మాట్లాడే వరమును ముందుగా పేర్కొన్నచో అది కేవలం ప్రవచన సార వరముతో పోల్చి చూచినపుడు తక్కువ ప్రాధాన్యత కలిగినదిగా పేర్కొనబడెను (1కొరింథి 14:4,5,6,22).

**ఎఫెసి 4:11–13 మరియు 1కొరింథి 14:3,4 చదువుడి. సాధారణముగా ఆత్మ వరముల యొక్క లక్ష్యము గురించి ప్రత్యేకించి ప్రవచన సార వరము గురించి ఈ వాక్యాలు ఏమి చెప్పుచున్నవి?**

ఆత్మ జ్ఞానమును లేక నైతికాభివృద్ధిని అనుగ్రహించుట కొరకు ప్రేరేపణ కలిగించుట కొరకు ఓదార్పు కొరకు ప్రవచన సారము ఉపయోగపడుతుంది. (1కొరింథి 14:3 ను అపొ.కా. 15:32తో పోల్చి చదువుడి). దీనిని బట్టి చూచిన యెడల ప్రవచన సారము భవిష్యత్తు గూర్చి తెలియపర్చుటకన్నా ప్రస్తుత కాలములో ఏవిధముగా జీవించాలని నేర్పించుట కొరకు ఈ వరము ఎక్కువగా ఉపయోగపడుతుంది. గ్రీకు భాషలోని క్రియా పదమైన "పొఫిటియో" అనగా ఎప్పుడో జరగబోయే విషయాన్ని ముందుగానే చెప్పుట లేక ఎవరో ఒకరి పక్షాన ఏదైనా ఒక విషయాన్ని గూర్చి చెప్పుట జరుగుతుంది. ఉదాహరణకు అపొ.కా. 2:29–31లో మొదటి అర్థమును చూడవచ్చును. దీనిని ఆమోసు 3:7తో పోల్చి చూడుడి. ఇక్కడ దావీదు ఒక ప్రవక్త అనే భావము ముందుగానే చూచిన అనుభవమును గూర్చి వివరించెను. రెండవ అర్థమును అపొ.కా. 15:32లో చూడగలము. ఇక్కడ యూదాయు మరియు సీలయు ప్రవక్తలుగా గుర్తింపబడిరి. అయితే వారు చేసిన ప్రవచనమును ప్రోత్సహించుటకును, బలపరచుటకును పెక్కు మాటలతో సహోదరుల నాదరించి స్థిరపరచితిరి.

ఆత్మవరములు అపొస్తులుల కార్యములోనే నిలిచిపోలేదని ఎఫెసి 4:11-13 నుండి మనము నేర్చుకున్నాము. అంతము వరకు ఆత్మ వరములు నిలిచి యుండవలసినదే. (అపొ.కా. 2:39) అయితే ఎవరైనా ఒక ప్రవక్త అని ప్రకటించుకున్న యెడల అతడు లేక ఆమెను లేఖనాల ఆధారముగా పరీక్షించాలి. వివరముగా మాట్లాడినట్లయితే ఆ పరీక్షలో నాలుగు నియమాలలో సంతృప్తి చెందవలసియున్నది. మొదటగా ఆ ప్రవచనములు యదార్ధముగా నెరవేరాలి (ద్వితీయో 18:22; యిర్మియా 28:8,9) రెండవదిగా పూర్వకాలపు ప్రవక్తల వర్తమానముతో ఇప్పటి వర్తమానము ఏకీభవించాలి. ద్వితియో 13:1-3; యెషయా 8:20; మూడవదిగా ఆ ప్రవక్త యొక్క అనుదిన జీవితము క్రీస్తుకు సమర్పించుకుందని రుజువు కావాలి (1యోహాను 4:1-3) నాల్గవది : అబద్ధ ప్రవక్తలు వారి ఫలముల వలన తెలిసిపోదురు (మత్తయి 7:15-20) ఇదే విషయము నిజ ప్రవక్తలకు కూడా వర్తిస్తుంది.

శేషించిన సంఘానికి ప్రవచన సార వరము కలిగియుండుటనునది ప్రత్యేక లక్షణమని ప్రకటన గ్రంథము సూచిస్తుంది. (ప్రకటన 12:17; ప్రకటన 19:10) ఎడ్వంటిస్టు సభ్యులముగా ఎలెన్ జి వైట్‌కు ప్రవచనసాం వరము అనుగ్రహింపబడెను.

**ఎలెన్ జి వైట్ ప్రవచన సారము వరము కలిగియుందని నమ్ముటకు కారణములు ఏమిటి? ఆమె పాత్రను గూర్చి మరియు ఆమె ప్రయాణమును గూర్చి మిగిలియున్న ప్రశ్నలేమిటి?**

**శుక్రవారం** **ఆగష్టు 7**

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్, ఆత్మీయ వరములు, సంపుటి 1లోని రోజ్‌వెల్ ఎఫ్ కాట్రిల్ "ఆత్మీయ వరములు" పుటలు 5-16 చదువుడి.

ప్రభువునందు నమ్మకముతో పురుషులు సువార్త పరిచర్యలో ముందుకు సాగి వెళ్ళుడి. వారితో ప్రభువు వెంబడించును. ఆత్మలను రక్షించుటకు వారికి దృఢ విశ్వాసము కలిగించి మారుమనస్సు పొందునట్లు ప్రభువే వారిని సిద్ధపరచును. ఒక పనివాడు ప్రసంగీకుడుగా ఎల్లవేళలా సిద్ధముగా ఉంటే మరొక పనివాడు ఎల్లవేళలా రచయితగా ఉండును. మరొక పనివాడు నమ్మకమైన చిత్తశుద్ధి కలిగి ప్రార్ధన యోధుడుగా వరమును కలిగిన వాడై యుంటాడు. వేరొకరికి పాటల ద్వారా స్తుతించే వరము కలిగియుండవచ్చును. మరొకరికి స్పష్టముగా దేవుని యొక్క వాక్యమును వివరించగలిగే ప్రత్యేక శక్తి కలిగి యుండవచ్చును. ప్రతి వరము దేవుని కొరకు ఒక శక్తివంతమైన పని ముట్టుగా ఉండును. దేవుడు పనివానితో సహకరిస్తాడు. కొందరికి దేవుడు జ్ఞానముతో కూడిన మాటలను అనుగ్రహించును వేరొకరికి జ్ఞానమును అనుగ్రహించును. మరొకరికి విశ్వాసమును అనుగ్రహించును. అయితే అందరు కూడా ఒకే అధికారి క్రింద పనిచేయాలి. వరములలో

భిన్నత్వము వివిధ రూపాలలో పనిచేయుటకు సహాయపడును. అందరిలోను, అన్ని విషయాలలో పనిచేయు దేవుడొక్కడే. (1కొరింథి 12:6).

"తక్కువ విలువగల వరములని కొన్ని వరములను గూర్చి ఏ ఒక్కరు తక్కువగా ఎంచకూడదు. అందరూ పనికి వెళ్ళండి. అపనమ్మకముతో ఏ ఒక్కరు చేతులు ముడుచుకొని కూర్చుండకూడదు. గొప్ప కార్యములు నేను చేయలేనని అతడు అనుకొనవచ్చును. స్వప్రయోజనము కొరకు చూచుకొనకుడి నీ నాయకునిని చూడుడి. వినయముతోను, నమ్మకముతోను ప్రేమతోను నీవు ఏమి చేయగలవో దానిని చేయుడి. ఎలెన్ జి వైట్, ఎడ్వంట్ రివ్యూ మరియు సబ్బాతు హెరాల్డు ఏప్రిల్ 12,1900.

"మనలో ప్రతివాడు ఇతరుల మనస్సులలో ఉన్న దాని నుండి సహాయము కోరుడి. మన మనస్సులలో కన్నా దేవుడు ఇతరుల మనస్సుతో పనిచేయును. వేర్వేరు మనుష్యులకు వేర్వేరు వరములను దేవుడు అనుగ్రహిస్తాడు. ఆ వరములన్ని ఒక పరిపూర్ణమైన కలయికగా మారి పరిపూర్ణమైన భక్తులుగా తయారు చేయును. క్రీస్తు యొక్క దేహమైన సంఘము దేవుని కొరకు మహిమ పరచబడును" (ఎఫెసి 4:12).

"మనముందు ఎల్లపుడు ఆటంకము లుంటాయి. అయితే మనము మాత్రము మన నాయకుని వెంబడించాలి. అందరము కలిసి మన ఇబ్బందులను ఎదుర్కుందాము. ఒకరిచేతిలో ఒకరి చేయి పెట్టి ముందుకు సాగుదాము" –ఎలెన్ జి వైట్, ఆకాశము వైపు చూడుడి పుట 141.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ప్రవచనసారము గురించి మరియు మరికొన్ని విషయాలను గూర్చి ఆలోచించుడి. భాషలలో మాట్లాడుటకన్నా ప్రవచించుట ఇంకా మేలైనది. ఎందువలన? ఒకసారి 1కొరింథి 14 చదువుడి.
2. మీ సబ్బాతుబడి తరగతిలో ఎలెన్ జివైట్ జీవితము పరిచర్యను గూర్చి చర్చించుడి. ఆమెకు ప్రవచన సారమున్నదని సంఘముగా ఎందుకు నమ్ముచున్నాము? ఈ వరము ద్వారా సంఘమునకు వచ్చిన గొప్ప దీవెనలు ఏమిటి?
3. మిమ్ములను హృదయపూర్వకముగా ప్రేమించే నలుగురైదుగురి గూర్చి ఆలోచించుడి. మీ యెడల వారికున్న ప్రేమ యదార్థమైనదని మీకెలా తెలుసు?

❋✶❋